# పై మెరుగులు

రచన:
శ్రీ నందివాడ వెంకటరమణ

"టోకెన్ నెంబర్ టెన్" కౌంటర్‌లోంచి కాషియర్ పిలుపు వినిపించింది.

"యస్ ప్లీజ్" అని టోకెన్‌ను కౌంటర్‌లోనికి ఇచ్చాడు రమేష్.

"హండ్రడ్స్ ఇయ్యమంటారా?" అన్నాడు మళ్ళీ కౌంటర్‌లోని వ్యక్తి.

"టెన్స్ ఇయ్యండీ," అన్నాడు రమేష్.

ఎనభై వేల కేష్‌ని జాగ్రత్తగా సర్దేశాడు. తన ఎంబాసిడర్ కారులో కూర్చుని స్టార్ట్ చేశాడు రమేష్. ఒక పేరున్న కంట్రాక్టర్ ఒక బిల్లు తాలూకు కేష్ ఇప్పుడు తనతో తీసుక వెళ్ళుతున్నాడు. రేపే వర్కర్స్ పేడే.

వర్క్‌సైట్ వేపు శరవేగంతో పోతోంది కారు.

సడన్‌గా ఒక వ్యక్తి రోడ్డు పైకి వచ్చి చేతిని గాలిలో ఊపుతూ ఆగమన్నట్లు సంజ్ఞ చేశాడు.

"సార్ అర్జంట్ పని ఉంది సార్. నా మదర్ చాలా సీరియస్‌గా ఉంది సార్. పాలెం వెళ్ళే బస్సులో టిక్కట్టు దొరకలేదు సార్. అదే మా వూరు వెళ్ళే ఆఖరి బస్సు సార్. మీ కారులో లిఫ్టు ఇస్తే చచ్చి మీ కడుపున పుడతా, మీరు 30 ఉంచుకోండి!" అని చేతులు జోడించి దీనంగా ప్రాధేయపడుతూ నిలబడ్డాడా ఆగంతకుడు.

"బస్‌లో టికెట్ దొరకకపోతే నన్నేం చెయ్యమన్నావయ్యా, ఇదేం లారీ అనుకున్నావా, సినీమాలో హీరో ననుకున్నావా, దారినపోయిన ఎవరి కారునైనా ఆపి ఎక్కేయడానికి, ఛే, ఛే" అంటూ ఇంజన్ స్టార్ట్ చేశాడు' "సార్" అంటూ ఏదో చెప్పడానికి నోరు విప్పే సరికి, కారు అప్పుడే! పదిగజాల దూరం వెళ్ళిపోయింది.

"హుఁ! ప్రతివాడికీ ఇదోటి అలవాటయిటయింది, కారులో లిఫ్టు అడగటం. తనేమయినా తెలివితక్కువ వాడా! ఎన్ని రకాల దొంగతనాలు వినడంలేదు. ఈ రోజుల్లో, ఆ మాసిన గడ్డం, మాసికల బుష్‌కోటు, బానా నలిగి ముడుతలుపడ్డ ప్యాంటు వాడి బ్రతుకిక్కి కారు లిఫ్టు కూడా తక్కువయింది.

సగం దూరం వెళ్ళేక ఏ మొలలో దాచుకున్న కత్తో పిస్టల్ తీసి కారు ఆపమంటే తన గతేం కాను. వాడి ముఠా వాళ్ళు ఇంకా ఎంతమంది వస్తారో. తను ఈ రోజు లైసెన్సు ఉన్న పిస్టల్ ఇంట్లోనే మరచిపోయాడు

సడన్‌గా కాలు బ్రేక్ పైన పడింది. కారు ఒక్క కుదుపుతో ఆగింది. ఎదురుగా స్టాండర్డ్ బ్లూ కలర్ కారు రోడ్డు కడ్డంగా నిలబడి ఉంది. అత్యాధునికంగా అలంకరించుకున్న ఒక స్త్రీ.

తన కారుని చూసి గబగబా తన కారు దగ్గర కొచ్చింది. ఆరెంజ్ కలర్ చీర గాలిలో రెపరెప లాడుతోంది. స్లీవ్‌లెస్ బ్లౌజు వేసుకొనుండటం వల్ల జబ్బలు నున్నగా అందంగా కనబడుతున్నాయి.

"సార్, నా కారు ట్రబుల్ ఇచ్చింది. నేను కమలా మెమోరియల్‌లో వర్కు చేస్తున్నాను. ప్రక్కగ్రామం అర్జంటుగా ఒకేస్ పని మీద వెళ్ళాలి. కొంచెం ఈ వేళ ఈ రకంగా ప్రయాణానికి ఆటంకం కలిగింది. మీ కారులో లిఫ్టు ఇస్తే" అంటూ ముఖంపై నాట్యం చేస్తున్న ముంగురులను సుతారంగా పైకి త్రోసుకొంది.

"ఓ యస్, దానికేంటి రండి," అని డోర్ తెరిచాడు. పేరైనా అడగలేదు ఆమె అని నాలిక్కరుచుకున్నాడు రమేష్.

తన సూట్‌కేస్‌తో రమేష్ కారులోనికి వచ్చింది ఆమె వయ్యారంగా. అప్పు తన కేష్ పెట్టె భద్రంగానే ఉంది ఆ పెట్టె అనుకొని గుర్తుచేసుకున్నాడు ఒకసారి.

ఇగ్నీషన్ కీని త్రిప్పి కారు స్టార్టు చేశాడు.

"అరె నా పేరు చెప్పడం మరిచేను," అంది నాలిక్కరుచుకొంటూ.

"ఫర్వాలేదు ఇప్పుడు చెప్ప వచ్చుగా!" అని స్టీరింగ్ పైనుండి ఒక చేతిని తీసి డాష్ బోర్డులో నున్న సిగరెట్‌ని తీసి ముట్టించేడు.

"నా పేరు మిస్ కుంజాల. మా ఫాదర్‌కి నేను అసలు ఉద్యోగం చెయ్యడం ఎంత మాత్రమూ ఇష్టం లేదండీ, అయినా నేను ఉద్యోగం చేయనవసరంలేదు కాని సరదాకి చేస్తున్నాను," అంది

"ఫాదర్ ఏం చేస్తుంటారు?" అన్నాడు రమేష్.

"మా ఫాదర్ ఏమీ ఉద్యోగం చేయటంలేదు. అరుణా టెక్స్‌టైల్స్ ప్రొప్రయిటర్," అని ఒకసారి సీటు వెనక్కి వాల్లబడింది.

"అరుణా టెక్స్‌టైల్స్ మాధవరావుగారా మీ నాన్నగారు," అని ఆశ్చర్యపోయాడు రమేష్. ఆయన నాకు బాగా తెలుసండీ, అన్నాడు. అత్యుత్సాహంగా కళ్ళు కట్టు వాచీపై నిలిచేయి. అప్పటికే టైమ్ ఆరు అవుతోంది. వేగంగా గమ్యం చేరాలని కట్టుకలగా కారుని స్పీడుగా పోనిచ్చాడు.

ముందు మిర్రర్ వెనకనుంచి కారు వస్తున్నట్లు కన బడింది. దానికి సైడు ఇవ్వడానికి రెండు ఫర్లాంగులు అల్లరి చేసి మరీ ఇచ్చాడు.

లేక్ దగ్గర కారుని టర్న్ చేస్తుండగా చిన్న విజిల్ వినిపించింది. కారు శబ్దంలో రమేష్ గుర్తించకపోయినా వెనకనున్న మంజుల సిగ్నల్ ను అర్ధం చేసుకుంది. వెంటనే బేగ్ లోంచి అద్దం తీసి బొట్టుని సరి చేసుకొంది.

"కొండపండ్లలా ఉన్నాయి," అనుకొన్నాడు రమేష్ మిర్రర్లోంచి చూస్తూ.

చకచక దట్టంగా మబ్బులు క్రమ్ముకొని వస్తున్నాయి. సన్నగా గాలి కూడా ప్రారంభమయింది.

"వర్షం వచ్చేలాగుంది," అంది మంజుల.

"అల్లాగే ఉంది," అని డ్రైవింగ్ ఉద్యమంలో నిమగ్న మయ్యాడు.


మెరుపులు, ఉరుములు మొదలయ్యాయి.

రోడ్డుకి ఇరుప్రక్కలా ఉన్న చెట్లు గాలికి తలలూపుతున్నాయి. మొదట సన్నని తుంపర ప్రారం భమయి, భోరున వర్షం కురవడం ఆరంభమయింది.

వైపర్స్ స్టార్ట్ చేశాడు. అద్దంపై పడ్డ తుంపర్లని వైపర్స్ తుడిచి వేస్తున్నాయ్.

ఫాం అని పెద్ద శబ్దం అయింది వెనక ప్రక్క. కారు బేక్ వీల్ పంచర్ అయింది అన్నాడు కారుని ఆపి. ఇప్పుడేం చెయ్యటం అనుకొన్నాడు.






ఈ వర్షంలో చక్రం తీసి క్రొత్తది వేయడమంటే పూర్తిగా తడవటమే. ఎదురుగా కొంచెం దూరంలో ట్రావెలర్స్ బంగ్లాలోనుంచి వస్తున్న వెలుతురు మంజులకి ప్రాణం లేచి వచ్చింది.

కరుగుల వంటి నడకతో ఇద్దరూ బంగ్లా వరండా లోనికి చేరటానికి పూర్తిగా తడిసిపోయారు. బంగ్లాలో ఎవరూ లేకపోవటంచే ఖాళీగా ఉంది. వాచ్ మెన్ వీరయ్య తాత కాలుస్తున్న చుట్టను తీసివేసి, "దండాలు బాబూ" అంటూ వచ్చాడు ప్రక్క వరండాలోంచి.

"బాగున్నావా వీరయ్యా" అంటూ లోపలికి వచ్చిన రమేష్ వెంట అమ్మగారు ఉండటం చూసి నవ్వు కున్నాడు కాలం వచ్చిందని.

రమాకాంత బంగళాలో వాచ్ మన్ గా పనిచేస్తున్న కాలం అనుభవంగలవాడు వీరయ్య తాత.

పూర్వం బ్రిటిష్ వాళ్ళ హయాములో ఆ బంగళా ఉన్న వైభవం, ఇంతా అంతా కాదు. వీరయ్య తాత వాళ్ళకి బట్లర్ లా పని చేశాడు. రాత్రిళ్ళు తెల్లవారన్ని రంగు సీసాలు ఖాళీ అవుతుండేవి. వాళ్ళు వదిలేసిన సీసాల్లో అడుగు నీళ్ళు వీరయ్య తాత గొంతు లోకి జారుతుండేవి. వాళ్ళు అనుభవించిన విధంగా వరం డాలో కాళ్ళు చాపి వెనక్కి వాలిపోయి ఆనందించే వాడు వీరయ్య.

అప్పుడా హైవేమంతా అయిపోయింది. ఈ కాలం అక్కడక్కడ కొన్ని కార్లు. తెగించి అనుభవించలేరు.

కంట్రాక్టరును చూసేటప్పటికి ప్రాణం లేచి వచ్చింది వీరయ్య తాతకి.

"బైక్ పంక్చర్ అయ్యిందోయ్," అన్నాడు రమేష్.

"రెండో మైలు రాయి దగ్గర కండ పడింది బాబూ, తెల్లవారితే గాని బైకు మార్చడానికి వీల్లేదు" అన్నాడు వీరయ్య.

"ఇప్పుడెలా!," అంది అమాయకంగా మొహం పెట్టి మంజుల.

"ముందు లోపలికి వెళ్ళి బట్టలు మార్చుకోండి సార్" అన్నాడు వీరయ్య.

వర్షంలో పూర్తిగా తడిసిన చీర వంటికి అంటుకు పోయి వంటి వంపులు స్పష్టంగా తడిసిన చీరలోంచి కనిపిస్తోంటే అంత చలిలోను వెచ్చగా ఫీలయ్యాడు రమేష్.

రూములోని వాల్ లైట్ ను ఆన్ చేశాడు. సూట్ కేస్ లోంచి బట్టలు తీసుకొని బాత్ రూమ్ లోనికి వెళ్ళింది మంజుల.

టవల్ తో తుడుచుకొని తను కూడా బట్టలు మార్చుకున్నాడు రమేష్. ఐదు నిముషాలలో బట్టలు మార్చుకొని వచ్చింది మంజుల.

ట్రేలో రెండు కప్పుల కాఫీ తీసుక వచ్చి టీపాయ్ మీద పెట్టాడు వీరయ్య తాత.

ఒక కప్పు తను తీసుకొని, రెండోది మంజులకి అందించాడు రమేష్. ఎవరుగా గొంతులో దూరుతున్న టీ తీసుకొంది. వేడి వేడి టీ ప్రాణాలకి వెచ్చదనం ఇచ్చింది ఇద్దరికీ. అలసట తగ్గినట్లయింది.

అద్దం కిటికీల్లోంచి మెరుపులు జిగేల్మని మెరిసి పోతున్నాయ్. వర్షం ఇంకా కురుస్తున్నట్లు చూరులోంచి నీటి ధార గట్టిగా పడుతోంది. రెండు మంచాలపై పరుపులు పరిచి తన గోనె పట్టా తీసుకొని వరండాలోకి వెళ్ళాడు వీరయ్య తాత, "తెల్లవారు ఝామున లేపుతా బాబూ" అంటూ, తన మూట లోంచి పాత దుప్పటి తీసుకొని తన దేహం మీద కప్పుకొని పడుకున్నాడు.

లైట్ ఆఫ్ చేసి తను కూడా నిద్రకి ఉపక్రమించింది మంజుల.

మెత్తని చేతులు తన కంఠాన్ని కౌగిలించుకోగానే నిద్ర తేలిపోయింది రమేష్‌కి. మంజుల తన ప్రక్కలో.

నిజమా? కలా? అనుకొని ఒక్కసారి తనను తాను గిల్లుకున్నాడు.

"కలకాదండీ" అంది మంజుల. గాని తను నమ్మలేకున్నాడు. మెత్తగా ఆమె పెదాలు అతని గుండెలను తాకుతున్నాయ్. బైట ఇంకా వర్షం జోరు వినబడుతోంది.

కంపిస్తున్న పెదవులతో తన పెదాలను కలిపేసాడు రమేష్. అతనిలో కామం బుసలుకొడుతూ ఆరంభించింది. నరాలు బిగుసుకుపోయాయ్. ఇద్దరి మనసుల్లోను ఇరు శరీరాలు మాధవీ లతల్లా పెనవేసుకుపోయాయి. రక్తం సలసలా మరిగిపోతోంది. కాలం కొంతసేపు స్తంభించిపోయింది. కొంతసేపటి దాహం తీరింది. ఆరాటం అంతరించింది. కోరిక తీరింది. మెల్లగా ఆమె అతని కౌగిలి విడిపించుకొని లేచి మంచంపై కూర్చొని పైట సరిచేసుకొంది.

మెల్లగా లేచి వెళ్ళి కూజాలోంచి నీరు రెండు గ్లాసుల నిండా నింపింది.

తను త్వరగా జాకెట్ లో దాచుకున్న పొట్లం ఒక గ్లాసులో కలిపి నవ్వి రమేష్‌కి అందించింది. తను ఒక గ్లాసు తీసుకొంది.

రమేష్ గ్లాసులో ఒక్క చుక్క మిగల్చకుండా గటగటా త్రాగేశాడు. మరుక్షణంలోనే మత్తుగా నిద్ర లోనికి జారిపోయాడు.

తృప్తిగా నవ్వుకొంది మంజుల

"బాబూ" అంటూ పిలిచి తలుపుకొట్టాడు వీరయ్య తాత. కనురెప్పలు మెల్లగా తెరుస్తున్నాడు. మంచంపై గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు రమేష్.

"బాబూ!" అంటూ తట్టి లేపాడు వీరన్న.

కళ్ళు నులుపుకొని బలవంతంగా కళ్ళు విప్పుకొని తెరిచాడు రమేశ్.

"ఏమి బాబూ! లోన గొళ్ళెం విప్పకుండా పడుకున్నారే!" అన్నాడు వీరన్న.

లోపల గదిలో చూసే, పడుకున్నావేంటయ్ అంటూ ఎదురుగా మంచం ఖాళీగా ఉండటంతో—

"ఆమె ఎక్కడికి వెళ్ళింది?" అన్నాడు.

"బాత్ రూమ్‌లో ఉన్నారేమో బాబూ!" అన్నాడు వీరయ్య తాత.

"బాత్ రూమ్ గడియవేసి ఉంది" అన్నాడు రమేష్ ఆశ్చర్యంగా.

అప్రయత్నంగా కళ్ళు సూట్ కేస్ వైపు తిరిగాయి.

"నాకు పనుంది వుంటానండి బాబూ" అని సద్ది చెప్పి పోయాడు వీరయ్య తాత.

"సూట్ కేస్ యధా స్థానంలోనే ఉంది పాపమ్మా, పోతే పోయిందిగాని సూట్ కేస్ ఉంది" అనుకొని ఆత్రంగా సూట్ కేస్ దగ్గరగా వెళ్ళి చూశాడు. గుండె ఝల్లు మన్నది ఒక్కసారి.

లోపల అన్నీ చీరలు, జాకెట్లు, బ్రాసరీలు, టాయిలెట్ సామాన్లు మినహా మరేమీ లేవు.

"ఎంత మోసం జరిగింది. కళ్ళు బైర్లు క్రమ్మినట్లయాయి. పై మెరుగులు చూసి, తను మోసపోయాడు. ఎన్ని వక్కు జిత్తులు వేసింది. మొదటిసారి అడిగిన ఆ ఎల్లయ్యగారి ఆసామికి డబ్బు ఇచ్చినా ఇంత జరగకపోను" అనుకొంటూ రెండు చేతులతో తలపట్టుకు కూర్చుండిపోయాడు రమేష్.

అందానికి, మన్నికకు
రోజా
REGD No 221631
బనియన్లనే వాడండి



చక్రపాణి ఆర్ట్ పిక్చర్స్ వారి "పెళ్ళికాని తండ్రి" లో పద్మనాభం — మురళి